# TOLET

***Two Bed Room Family Portion***
***(Second Floor)***

***in Independent House***

*- Area : 1300 sq.ft.*

*- North facing portion*

*- North and West Roads*

*- Car Parking*

*- Large Hall , Spacious Rooms and Kitchen*

*- Spacious Balconies and open areas*

*- Best Quality Wooden/Electrical/Sanitary*
*and CP fittings/Flooring/Decorative Lighting etc*

*- Spacious Storage Areas*

***READY FOR OCCUPATION***

*Address :*
Yadlapati's Home ; 1-9-286/2/P
Near Ramnagar Gundu
Vidyanagar ; Hyderabad - 500 044
Contact : 040 - 27071500 :: Mobile : 9948577517

సంపుటి : 14
సంచిక : 5
ఆగస్టు: 2014

# రచన
ఇంటింటిపత్రిక

261

పేజీలు : 100
వెల :
` 30/-

ముఖచిత్రం :: పొరుగు రాష్ట్రమే కారణం... :: చిత్రకారుడు : చంద్ర

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

జ్ఞానం కనిపించడంలేదు
- వివిన మూర్తి 34

కథాపీఠం కథ ... మొదటి నేస్తం
- సాగి వర్మరాజు 39

మారే రూల్సు - మ. రుక్మిణీ గోపాల్ 43

ఆఫ్రికన్ కథలు :: మాంసం ముక్క
- బిరగో డియోప్ :: కవన శర్మ 48

కథాపీఠం కథ ... గుడ్‌బై మిస్టర్ సంపత్
- యల్లాప్రగడ 52

కథాపీఠం కథ ... అంకురం
- అనిల్ ప్రసాద్ లింగం 56

మారుతున్న కుటుంబ సంబంధాల కథల పోటీలో...
బహుమతి పొందిన కథ...

జీవన వేదం - యం. అహల్యాదేవి 63

విముక్తుడు - ఎన్. తారక రామారావు 70

గోరంత పోరబాటు - డి. కనకదుర్గ 73

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్
- బి.వి.ఎస్. రామారావు 112

చిలకా ఎగిరిపో....!
- వసుంధర 78

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత -
కరుణాకర్ రేఖాచిత్రం 7

పజిలింగ్ పజిల్ - 261
నిర్వహణ : 'విరించి' 8

సాహితీ వైద్యం - వసుంధర 33

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

వచ్చే సంచికలో.... ప్రత్యేక రచన :
"శాస్త్రాలలో నమూనాల నిర్మాణం - సాహిత్యంలో శాస్త్రీయ విమర్శ"
కవన శర్మ

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

సలహాదార్లు
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



'రచన' కార్యాలయం
చిరునామా
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500

సంపాదకుడు
వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి
అసోసియేట్ ఎడిటర్
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*




ఒకటి రెండుగా మారిన రాష్ట్రం సుహృద్భావ వాతావరణంలో మనుగడ సాగించాలని సామాన్యుడు కోరుకున్నాడు. కానీ ప్రతిరోజూ ఇరు రాష్ట్రాల నాయకులూ ప్రతి విషయానికీ రాద్ధాంతం చేస్తూ తమ తమ ఇబ్బందులకూ, కష్టాలకూ, అభివృద్ధి కార్యక్రమాల అవరోధానికీ పొరుగు వారే మూల కారకులని దుమ్మెత్తి పోసుకుంటున్నారు. దీనికి కారణం కేవలం రాజకీయ లబ్ధి, అధికార మనుగడలే కారణమన్నది అందరెరిగినదే! మధ్యన పడి నలిగిపోతున్నది సామాన్యుడే!

ఈ జగడాలలో మరీ ముఖ్యమైనవి విద్యుత్, నీటి పంపకాల సమస్యలు. నిజమే! ప్రతి ఒక్కరికీ ఈ రెండూ నిత్యావసరాలే!

దేశంలోని ప్రతి ఊరికీ విద్యుత్తూ, నీరూ అందించడమే తమ లక్ష్యమని కేంద్రంలో అధికారం చేపట్టిన ప్రభుత్వం పదే పదే చెబుతూ వస్తోంది. దీని గురించి లక్ష్యంగా దేశంలోని ముఖ్య నదులను అనుసంధానం చెయ్యాలనికూడా తలపెట్టింది. దానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాల సంసిద్ధతా అవసరం! ఏమంటే ఈ రెండు అంశాలూ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వస్తాయి కాబట్టి. దీనికి ఎన్ని రాష్ట్రాలు సరే అంటాయన్నది మరో సమస్య!

స్వతంత్రం వచ్చినప్పుడు ఉన్న రాష్ట్రాల సంఖ్య పరిమితం. ఆ కారణంగా ఈ రంగాలకు తొలుత అంతగా ఇబ్బంది లేకపోయింది. అయితే తర్వాతి కాలంలో రాష్ట్రాల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయి ఆయా నదుల పరీవాహక ప్రాంతాలు; వనరులు, ఉత్పత్తి కేంద్రాలు అనేక రాష్ట్రాలలో ఉండడం కొత్త సమస్యలకు ఊపిరి పోసింది – తెగని వివాదాలకు తెర తీసింది.

దేశంలోని ప్రజలందరికీ సేవచేస్తున్న రైల్వే, తపాలా, కమ్యూనికేషన్స్ మాదిరిగానే ఈ జల, విద్యుత్ రంగాలను కూడా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి తీసుకురావడమే దీనికి శాశ్వత పరిష్కారం! రాజ్యాంగ పరిధిలో సాధ్యాసాధ్యాల సంగతి అటుంచితే – ఆ మాటకొస్తే రాజ్యాంగాన్ని ఎన్ని పదులసార్లు సవరించలేదుగాక – అన్ని రాష్ట్రాలకూ సమానంగా భాగస్వామ్యం లేని ఈ రంగాల నేపథ్యంలో దేశంలోని అన్ని ఊర్లకూ నిరంతర విద్యుత్తు, నీరు అందించడం ఎలా సాధ్యమౌతుందిట? సంపూర్ణ అధికారం లభించిన కేంద్రం తలుచుకుంటే దీన్ని సుసాధ్యం చేయగలదు.

మన రెండు రాష్ట్రాలూ విద్యుత్తునీ, నీటినీ కలబోసి వివాదాల సుడిగుండంలో ఇరుక్కుపోతే సామాన్యుడికి మిగిలేది విద్యుత్ కలిసిన నీటిలోని పడవ ప్రయాణమే!

**261**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

# "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే  కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచనను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

**261 (ఆగస్టు, 2014) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!**

**విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.**

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారు కొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి) సౌజన్యంతో

రేఖా-చిత్రం



# కొందరూ ఒక్కరై

**కొం**దర్ని చూస్తేనే
ఎదలో కోటి మెరుపులు మెరుస్తాయి,
ఆ మెరుపు వెలుగులు కలకాలం నిలుస్తాయి!
కొందర్ని చూస్తేనే
గుండె వేగం పెరుగుతుంది,
వేగం హెచ్చిన జీవితం పరవళ్ళు తొక్కుతుంది!
కొందర్ని చూస్తేనే
ఆలోచనలకు అర్థం ఏర్పడుతుంది,
అర్థవంతమైన భావాలకు ఆలంబన దొరుకుతుంది!
కొందర్ని చూస్తేనే
చేజారిన స్వర్గం చేరువైనట్లనిపిస్తుంది,
చేరువైన పరిచయం శాశ్వతం కావాలనిపిస్తుంది!
ఒక్కోసారి ఆ కొందరూ ఒక్కరే ఔతారు,
ఆ ఒక్కరే బ్రతుకంతా తోడుంటారు...!!

(జనవరి 1982)

బిరగో డియోప్ ఫ్రెంచిలో చెప్పిన 5. మాంసం ముక్క

# ఆఫ్రికన్ కథలు

స్వేచ్ఛానుకరణ

కవనశర్మ

## 5. మాంసం ముక్క

*(ఈ కథ, 'ఊ' అంటే రొట్టె ముక్క పోతుంది అని చచ్చినట్టు పడుకున్న దంపతుల గురించి మనం చెప్పుకొనే కథని పోలి ఉంటుంది. – కవనశర్మ)*

రక్తం కలుపుకొని అన్నదమ్ములైనవారు ఒక తల్లి కడుపున పుట్టిన అన్నదమ్ములకంటే దగ్గరవారు. లమానే అనే గ్రామంలో లామె, మౌస్స అటువంటి అన్నదమ్ములు. నూనూగు మీసాల నూతన యవ్వనం ఇంకా రావలసి ఉండగా వీరిద్దరిని ఒక గుడిసెలో పెట్టి సున్తీ చేసారు. అప్పుడు కారిన ఇద్దరి పవిత్ర రక్తాలని ఒక దానితో ఒకటి పెద్దలు కలపటం వలన వీరు స్వంత అన్నదమ్ముల కంటే ఎక్కువ అనుబంధం కల అన్నదమ్ములయ్యారు. పిసినారి లామెకి గడుసు మౌస్స ఆ విధంగా అన్నదమ్ముడు అయ్యాక వారికి యవ్వనం వచ్చి పెళ్లిళ్లయ్యాయి. లామె భార్య అంద మైంది. అనుకూలవతి.

ఇక్కడ ముందస్తుగా మనం లమానే గ్రామం కథ చెప్పుకొన్నాకే లామె కథ చెప్పుకోవాలి!

ఆ ఊరికి, ఆ ఊరి పెద్దలు పిల్లలుగా ఉన్న దినాల్లో అతి పెద్ద ప్లేగు వ్యాధి వచ్చి పశువులన్నీ తుడిచిపెట్టుకు పోయాయి. కొమ్ములున్న జంతువుని చూసిన వారు ఆ ఊళ్లో ఉంటే వారందరు పెళ్లిళ్లైనవారే! వారి పిల్లలెవరూ వాటిని చూడలేదు. ఇప్పుడిప్పుడే కోడిని కొందరు తినటం నేర్చుకొన్నారు. ఎక్కువ మంది తాజావో ఎండువో, ఉప్పువో అయిన చేపల్ని మాత్రమే రుచి చూసారు.

ఆ ఏడు వానలు బాగా పడ్డాయి. పంటలు బాగా పండాయి. తమకి గ్రాసం దాచుకోగా, విత్తనాలకి విడిగా అట్టేపెట్టుకోగా, ఇంకా అమ్ముకోటానికి మిగిలిపోయిన దిగుబడి వచ్చింది. 'వాలా' కోతి, దాని అనుచరులు, పంటల జోలికి పోకపోవటం చేత వాటి పిర్రల ఎరుపుదనం ఎక్కువ అవలేదు. తిలే నక్క, దాని భృత్యులు మొదట్లో పుచ్చకాయల రుచికి ముచ్చటపడి తోటల్లో అడుగుపెట్టినా, వాటి కోసం రైతులు ఏర్పరిచిన కత్తెర బోనుల్లో ఒకటి రెండు నక్కలు ఒకటి రెండు కాళ్లు పోగొట్టుకోవడంతో పక్క ఊరుకి తరలి వెళ్లిపోయాయి. ఆ ఊరి పుచ్చకాయలు లమానె పుచ్చకాయ లంత రుచిగా ఉండవు. కాని అక్కడ రైతులు లమానే రైతులంత దుర్మార్గులు కాదు. కత్తెర బోన్లు పెట్టరు. చూస్తే దుడ్డు కర్రతో బాదుతారు – అంతే! మిడతల దండ్లకి లమానెకి వచ్చే దార్లోనే సుష్టుగా పంటలు దొరికాయి. ఆ విధంగా లమానెలో ఆ యేడు పంటలు రక్షింపబడ్డాయి.

ఇక్కడ మనం ఫెర్లో అనే మరో ఊరులో ఉన్న ఫ్యూత్ జాతి వారి గురించి చెప్పుకోవాలి. వారు పశుకాపరులైన

గొల్లవారు. వాళ్లకి పశువులని చంపి మాంసం తినాలంటే బద్ధకం; తినటం కాదు – చంపటం! పంటలు పండించుకోవటానికి ఇంకా బద్ధకం. ఎవరైన వారి పశువుల్ని తీసుకొని రాగులు, జొన్నలు ఇస్తారేమో అని ఎదురు చూస్తూ ఉంటారు.

వాళ్లకి లమానే వాళ్లు తమ అధిక పంటని అమ్మాలను కొన్నారు. లమానే నుంచి రాగులు, జొన్నలు మూటలు కట్టి గాడిదల మీద వేసుకొని యువకులు బయల్దేరారు. వాళ్లకి పెద్దవాళ్లు ఫెర్లో నుంచి 7 సంవత్సరాల వయస్సున్న గిత్తని కొని తీసుకురమ్మని పురమాయించారు. తాము మర్చిపోయిన మాంస రుచి తిరిగి గుర్తుచేసుకుంటామని చెప్పారు.

“మీరు, మీ పిల్లలు... ఎద్దు మాంసం రుచి ఎంత మజాగా ఉంటుందో తెల్సుకుంటారు” అని ఊరించారు.

తెచ్చిన ఎద్దును చంపి మాంసం పంచుకొనే పండుగ పేరు ‘టోంగ్ – టోంగ్’ తిండిపోతు, పిసినారి అయిన లామె, ఆ ఎద్దు తొడ మాంసంలో కొంత తన భాగంగా ప్రకటించి అందరి చేత సరే అనిపించుకొన్నాడు. అందులో ములుగు అంటే అతనికి మహా ఇష్టం.

ఆ రోజు రానే వచ్చింది. ఫెర్లో వెళ్లిన లమానె యువకులు ఒక బ్రహ్మాండమైన ఎద్దుని తన మధ్య పెట్టుకొని, వెనక కుడికాలుకి తాడు కట్టి (ఆఫ్రికాలో జంతువు మెడకి కాకుండా కాళ్లకి తాడు కట్టడం సామాన్యం) నడిపించుకొంటూ కోలాహలంగా వచ్చారు.

లామె తాను ఎంచుకొన్న దాని తొడ భాగాన్ని, దాని కాలు తాపు కొద్దిలో తప్పించుకొని, పరీక్షించి చూసాడు. ‘అస్సమాలేఖం’ చెప్పుకోటం పూర్తిచేసుకున్నాక చంపిన ఎద్దు మాంసం పంచుకొన్నారు ఆ ఊరి పెద్దలు.

ఇంకా పిల్లలు, కళేబరంలో మిగిలిన మాంసం గీక్కుతినటం పూర్తి కాకుండానే లామె తన భాగం మాంసం తీసుకొని తన గుడిసెకి వెళ్లాడు. భార్యని పిలిచి, “ఈ మాంసాన్ని చాలాసేపు జాగ్రత్తగా మెత్తగా ఉడికించు” అని చెప్పాడు.

ఆమె కుండ కింద నిప్పుపెట్టి, కుండలో నీరు పోసి, అందులో ఎముకతో సహా మాంసాన్ని ఉంచి మూత పెట్టింది.

లామె గుడిసె తలుపులు మూసి, దానికి అడ్డాలు పెట్టాడు. ఆ పైన ఆకులు పరుచుకొని పక్క ఏర్పరుచుకొని దాని మీద శయినించాడు.

“ఎముక ఎక్కడ ఉంది?”

“మాంసంలో!”

“మాంసం ఎక్కడ ఉంది?”

“నీళ్లల్లో!”

“నీళ్లు ఎందులో పోసావ్?”

“కుండలో”

“కుండ మీద ఏం పెట్టావు?”

“మూత!”

“కుండ మీద ఏం పెట్టావ్?”

“మూత!”

“కుండ దేని మీద పెట్టావ్?”

“పొయ్యి మీద”

“పొయ్యిలో ఏం పెట్టావ్?”

“కర్రలు”

“కర్రల్నేం చేసావ్?”

“మంట పెట్టాను”

“మాంసం మెత్తగా ఉడుకుతోందా?”

“ఉడుకుతోంది”

“మంట ఎగదోస్తూ ఉండు అప్పుడప్పుడు”

“అల్లాగే”

లామె అడుగుతూనే ఉన్నాడు. ఆమె మంటని ఎగదోస్తూనే ఉంది. మాంసం మెత్తగా ఉడుకుతూనే ఉంది. మంచి వాసనలు ఇంట్లో మెల్లిగా పరుచుకోసాగాయి.

మాంసం ఉడికే వరకు నమాజు వేళ ఆగదు కదా! ఊళ్లో ప్రార్థనలు మొదలయ్యాయి.

లమానేలో ఎవరు ప్రార్థనను ఎగకొట్టరు. ఆ రోజు వాసన మత్తులో పడి లామె వెళ్లలేదు. అది అతని గుడిసె అన్నదమ్ముడికి, రక్తం కలుపుకొన్న అన్నదమ్ముడికి ఆశ్చర్యం కలిగించింది.

రక్తం కలుపుకొన్న అన్నదమ్ముడు, అసలు అన్నదమ్ముడి కంటే దగ్గరివాడు. అటువంటి బంధాన్ని తెంచుకోవాలని చూసినవాడికి గౌరవం తగ్గిపోతుంది. ఎవరైన సరే, అటు

వంటి అన్నదమ్ముడికి సేవకుడు. మళ్లీ మాట్లాడితే అతని అవసరాలు తీర్చే బానిస! అతనికి అంతకంటే ముఖ్యమైన కర్తవ్యం ఉండటానికి వీలు లేదు.

ఆ రోజు మౌస్స తన హక్కు వినియోగించుకోవటానికి కృతనిశ్చయుడయ్యాడు. అంతకు ముందే లామె, ఆ హక్కు అతనికి వినియోగపడకుండా ఉండటానికి సర్వ సన్నిద్ధుడై ఉన్నాడు. దొరక్క దొరక్క 20 సంవత్సరాల అనంతరం దొరికిన ఎద్దు తొడ మాంసం, ఎముక ములుగు నుంచి ఏ బంధం అతన్ని దూరంగా కట్టిపడెయ్యటానికి అతను ఇష్టపడ లేదు. అన్నదమ్ముల అనుబంధం మరో విషయంలో, ఆ తరువాత, పాటించవచ్చు.

మౌస్స తన జొన్నలు, రాగులు ఫెర్లో వెళ్తున్న యువకుల కివ్వలేదు. ఎందుకంటే తను వాటిని పండించలేదు. అందుచేత ఎద్దు మాంసం రుచి చూడకూడదంటే ఎల్లా!

'అమ్మ కడుపున బుట్టిన అన్నదమ్ముడి కంటే ఎక్కువైన రక్తం కలుపుకొన్న అన్నదమ్ముడివైన నాకు, లామె వాటాలో కొద్దిభాగం చెందాలి కదా! అది అనుబంధాన్ని వినియోగించుకొని సాధిస్తాను. అది దుర్వినియోగం అంటారా అననిద్దాం' అని మౌస్స నిర్ణయించుకొని లామె ఇంటికి బయల్దేరాడు.

లామె ఇంటి కంచెను బాదుతూ మౌస్స లామెని పిలిచాడు.

లామె ఆ శబ్దాలు విని జాగ్రత్త పడ్డాడు.

"ఎముక ఎక్కడుంది? మాంసం మెత్తబడ్తోందా? మంట ఎగదోసావా?" అని భార్యని అడిగాడు.

ఆమె, "ఆ!" అంది.

"అయితే నువ్వు వంటగది తలుపు వేసుకో" అని ఆమెకి పురమాయించి ఓ చాప తీసుకుని గుడిసె బయట పెరట్లో చెట్టు కింద పరిచి, నెమ్మదిగా నిద్ర అప్పుడే లేచినట్టు వెళ్లి దూరంగా ఉన్న కంచెకున్న తలుపును తెరిచాడు.

నోరు స్వాగతం పలుకుతున్నా నొసలు అయిష్టతను ప్రకటించాయి. లామె భార్య అవ గుడిసె బయటకు వచ్చి తలుపు మూసి వచ్చిన ఆత్మీయ బంధువును పలకరించి చతికిల బడింది. లామె ఆమె వళ్లో వంట్లో బాగా లేనివాడిలా పడుక్కున్నాడు.

గడసు మౌస్స తాను, లామె గుడిసెలో అన్నదమ్ములైన మధుర దినాలను నెమరువేయసాగాడు. అన్నదమ్ముల అనుబంధం లామెకి మర్చిపోగల అవకాశం మౌస్స ఇవ్వదల్చుకో లేదు.

పిసినారి లామె ముక్తసరిగ 'అవును', 'కాదు'తో సంభాషణ సాగిస్తున్నాడు.

సూర్యుడు నడినెత్తికి వచ్చి చెట్టు నీడ చిన్నదై లామె కాళ్లు చుర్రుమంటున్నాయి. అవ చెవిలో మాంసం సంగతి అందులో ఎముక సంగతి చూడమని లామె చెప్పాడు.

ఆమె గుడిసెలోకి వెళ్లి వచ్చి, "మెత్తబడింది" అని చెప్పింది అతని చెవిలో.

లామెకి మౌస్సని ఎలా సాగనంపాలా అన్న ఆలోచన వేధించసాగింది. చివరికి ఒక ఉపాయం తట్టింది.

జ్వరం వచ్చినట్టు వణుకుతూ మూలగసాగాడు. జ్వరం వచ్చిన వాడిని విడిచి వెళ్లటం భావ్యంగాదన్నట్టు, అందులో గుడిసె అన్నదమ్ముడికి అసలుగాదన్నట్టు మౌస్స కదలలేదు. సూర్యుడు పశ్చిమాన్న కుంకాడు. సాయంత్రపు ప్రార్థన సమయం అయింది. ఈ లోపల లామెకి నిజంగానే జ్వరం వచ్చింది.

అవ మొగుడిని కుండ పెట్టిన గదిలోకి కాక మరో గదిలోకి మౌస్స సహాయంతో చేర్చింది. మౌస్స ఆ రాత్రి అక్కడే లామె పక్కనే ఉండిపోయాడు.

"ఒసే! పెళ్లామా! నేను చస్తేగాని వీడు కదిలేలా లేడే" అని భార్య చెవిలో అని చచ్చిపోయినట్టు పడుక్కున్నాడు.

అప్పుడు అవ "మౌస్సా! నీ స్వంత అన్నదమ్ముడి కంటే ఎక్కువైన నీ గుడిసె సోదరుడు చచ్చిపోయాడు. వెళ్లి సరిన్యుడిని పిలుచుకురా!" అంది.

"వద్దు నిన్ను ఒక్కత్తిని విడిచి వెళ్లను. రేపు పొద్దున్న నీళ్లకి వెళ్తున్న ఆడవారిటే కదా వెళ్లాలి. వాళ్లలో మతపెద్దకి, ఊర్లో ఇతర పెద్దలకి కబురు పెడ్దాం" అన్నాడు మౌస్స.

అవ, లామె తల వద్ద, మౌస్స కాళ్ల దగ్గర కూర్చున్నారు. నూనె దీపం గుడ్డి వెలుతురులో వారు రాత్రంతా కూర్చున్నాక తెల్లారింది.

ఆడవారు నీళ్లకి వెళ్తూ అవని పిలుచుకు వెళ్దామని వచ్చిన వారు ఇల్లు నిశ్శబ్దంగా ఉంటే తొంగి చూసారు. వాళ్లకి

శవంలా పడుకున్న లామె విచారంగా కూర్చున అవ, మౌస్సలు కనిపించారు. వారు వెళ్లి సరిన్యుడికి ఇతర పెద్దలకి చెప్పారు లామె మరణ వార్త.

సరిన్యుడు, ఇతర పెద్దలు సాగనంపే సరంజామాతో కాస్సేపటికి దిగబడ్డారు.

శవాన్ని చుట్టడానికి గుడ్డలు తీసారు.

అప్పుడు అవ, "ఇప్పటికైనా లే, లామె! ఇంక్కాస్సేపటికి నువ్వు మాట్లాడటానికి వీలులేకుండా ముఖం చుట్టూ గుడ్డ చుట్టేస్తారు" అంది అతని చెవిలో దేవుని పేరు ఉచ్చరిస్తు న్నట్టు నటిస్తూ.

"మాంసం ఎముక క్షేమమేనా?" అని అడిగాడు లామె చిన్నగా.

"ఆ" అంది అవ

"అయితే వాళ్లని గుడ్డలో చుట్టనీ. చుట్టాక వెళ్లిపోతారు, శవపేటిక తేవటం కోసం" అన్నాడు పిసినారి లామె.

వాళ్లు వెళ్లినా మౌస్స వెళ్లలేదు. పెట్టె తెచ్చి లామెని అందులో పెట్టి ఖననం చేసే చోటుకు తీసుకువెళ్లారు. ఈ లోపల కాటికాపరి గొయ్యి తవ్వి సిద్ధంగా ఉన్నాడు.

అవ చినస్వామి సిరిన్యుడిని, "నా భర్త చెవిలో చివరిసారి దేవుని స్తోత్రం చేస్తాను. మీరు అనుమతివ్వాలి" అని అభ్యర్థించింది. మామూలుగా స్త్రీలు మసీదుకి – పాతిపెట్టే చోటుకి వెళ్లరు (కాని వెళ్తే ఆఫ్రికాలో అభ్యంతర పెట్టా ఎవరూ). కాని పరిస్థితి చాలా ఇబ్బందికరమైనది. భర్త బతికే ఉన్నాడాయె. అందుకని అవ వెళ్లింది. ఆమెకి అనుమతి లభించింది.

"లామే! లే! నువ్వు చాలా లోతుకు ఇబ్బందుల్లో కూరుకు పోతున్నావు. ఇప్పుడు లేవకపోతే లేవలేవు" అని చెవిలో మంత్రం చెప్పింది అవ.

"అద్సరే! ఎముక, మాంసం ఎక్కడున్నాయ్?" – లామె గొంతుక చాలా బలహీనంగా అడిగింది.

"ఉండాల్సిన చోటే, ఉంచిన చోటే" అంది అవ.

"బాగా మెత్తగా ఉడికి ఉంటుంది"

"మరే!"

"మౌస్స ఇంకా ఇక్కడే చచ్చాడా!"

"మరే"

"అయితే నన్ను పాతనీ! నేను చస్తాను కాని వాడిని అప్పనంగా నా ప్రాణప్రదమైన ములుగుని రుచి చూడ నివ్వను" అన్నాడు లామె.

ఇసక కప్పే ఘట్టం వచ్చింది.

"మౌస్స ఎక్కడున్నాడు?"

"నా పక్కనే!"

ఇంతలో లామెని తీసుకువెళ్లడానికి దేవదూత వచ్చాడు. సిరిన్యుడు ప్రార్థించగా వచ్చాడు. అతనికి లామె ప్రాణాలతో ఉన్నాడని తెలియదు. లామె అంటున్నది, సిరిన్యుడు పెద్ద గొంతుతో చేస్తున్న ప్రార్థన సవ్వడిలో అవకి తప్ప ఎవరికి వినిపించలేదు. లామె లోతుగా మట్టిలో పాతిపెట్టబడ్డాడు.

అందరు ఊరికి చేరారు. ఊరు పెద్దలు మౌస్సతో "లామె నీ గుడిసె సోదరుడు. చివరి క్షణాల్లో అతని అంటిపెట్టుకొని ఉండి, నీ అన్నదమ్ముడి అనుబంధం ప్రకటించావు. కర్తవ్యం నిర్వహించావు. అతని బాధ్యత ఇంత బాగా తీసుకొన్నావు. అతని చివరి బాధ్యత అవ రక్షణ. అందుచేత దుఃఖించాల్సిన కాలం ముగియగానే ఆమెను పెళ్లాడి ఆ బాధ్యత కూడా స్వీకరించు" అని అనుమతిచ్చారు.

"అల్లాగే! తప్పదు మరి... అతను స్వంత అన్నదమ్ముడి కంటే అధికుడైన, రక్తం కలుపుకొన్న గుడిసె అన్నదమ్ముడు" అన్నాడు మౌస్స దుఃఖం ధ్వనిస్తూ.

ఊరి పెద్దలు అవని మౌస్సని వదిలి వెళ్లగానే –

"ఎముక మాంసం ఎక్కడున్నాయి?" అని మౌస్స అవని అడిగాడు.

"ఇక్కడే" అని కాబోయే భర్తకి అవ జవాబు ఇచ్చింది.

"మెత్తగా ఉడికాయా?"

"ఉడికాయి"

"అయితే పట్టుకురా. తిందాం... చాలా ఆకలిగా ఉంది" అన్నాడు మౌస్స.

మౌస్సకి రుచైన ములుగుతో పాటు, పడుచు అవ దొరికింది.

పిసినారి లామె, లమానే కాటిలో కప్పెట్టబడ్డాడు.

✪

(ఆఫ్రికన్ కథలు
సమాప్తం)




# సీరియల్ నవల

*(గత సంచిక తరువాయి)*

**ముం**దు పార్కుల్లో కలుసుకున్నారు. తర్వాత హోటళ్లకి వెళ్ళారు. థియేటర్లలో సినిమాలు చూసారు.

రాహుల్ మనసు నుంచి ధరణి, భవ్య మనసు నించి కిషన్ – పూర్తిగా తప్పుకున్నారు.

భవ్య, రాహుల్ క్రమంగా ఒకరికొకరు దగ్గిరయ్యారు. ఒకరి స్నేహాన్నొకరు ఇష్టపడ్డారు.

పరిచయమై వారం రోజులు దాటిందో లేదో – వారిప్పుడు ప్రేమ నటనలో మునుపటిలా కాక జీవించడం మొదలెట్టారు. చూసేవాళ్ళకైతే వాళ్ళు ప్రేమికుల్లాగే అనిపిస్తున్నారు.

రాహుల్‌కి కొత్త జీవితం బాగుంది. భవ్య రూపం, మాట, నడత, వైఖరి – అన్నీ అతడికి నచ్చాయి. అతడి మనసులో ఒకే ఒక్క అనుమానం – ఆమె ఇంకా నటిస్తూనే ఉందా అని!

అనుమానం పెనుభూతం కావడానికి ఇరవై నాలుగ్గంటలు కూడా ఎక్కువే అయింది. మనిషిని ఏ భూతమూ కూడా అనుమానభూతానికి మించి పీడించలేదు ఈ ప్రపంచంలో. భవ్య ప్రేమ నటన కాకూడదనీ – తన పట్ల ఆమె ప్రేమ అచ్చమైనది కావాలనీ రాహుల్ తపన. ఆమె నడిగితే – నటనే అనేస్తుందని భయం.

ఒకప్పుడు ధరణి తనని ప్రేమిస్తోందని నమ్మాడు. ఆమె అమెరికాని ప్రేమించి వెళ్లిపోయింది. ఇప్పుడు భవ్య తనని ప్రేమిస్తున్నానంటోంది. ఆమె కుమారస్వామి పనుపున వచ్చిందనీ – 'అరేంజ్డ్ లవ్' డ్రామాలో తామిద్దరం – పాత్రధారులమనీ ఇద్దరికీ తెలుసు. అందులో రహస్యమేం లేదు. కానీ ఇప్పుడు రాహుల్‌కి భవ్యపై ప్రేమ పుట్టింది. అది బలపడిపోయింది. ఇప్పుడా ప్రేమ నటన అంటే – మనసు తట్టుకోలేదని భయం. తన అనుమానభూతాన్ని తొలగించడానికి ఓ మంత్రగాడు కావాలి. ఎవరు?

కన్నవారికి చెబుదామా అంటే – భవ్య ప్రేమ నటన అని వాళ్లకి తెలిసిపోతుంది. అది తనకి చిన్నతనం! కుమారస్వామికి చెబుదామంటే – తన ప్రేయసి ప్రేమ గురించి వేరొకర్ని అడగడం నగుబాటు! ఐనా ఉయ్యాల్లో పిల్లాణ్ణెట్టుకుని ఊరంతా వెదుకుతున్నట్లు భవ్యనే అడగొచ్చుగా అనిపించింది చివరికి.

తను, భవ్య ఆడుతున్న ప్రేమ నాటకాన్ని నిజం చెయ్యడం – తనకీ, భవ్యకీ మాత్రమే సాధ్యం. తనెలాగూ ఆమెని ఇష్టపడుతున్నాడు. ఇక అంతా భవ్య మీదనే ఆధారపడింది.

ఆమె ఔనంటే ఔను, కాదంటే కాదు.

ఈ ప్రేమ లెక్కల్లో తనిప్పుడు ప్లస్. ఆమె ప్లస్సైతే తమ కాంబినేషన్ ప్లస్. మైనస్సైతే మైనస్.

ఆమె మైనస్సో ప్లస్సో తెలుసుకుందుకు సినిమా థియేటర్ అనువైన స్థలమను కున్నాడు. ఒకరోజు ఇంటర్నెట్లో వెదికి – రేటింగ్ పూర్‌గా ఉన్న సినిమాని ఎన్నిక చేసాడు. భవ్యకి ఫోన్ చేసి మేట్నీ షో ప్రపోజ్ చేసాడు. భవ్య సరేనంటే పొంగిపోయాడు. ఇద్దరూ థియేటర్ దగ్గిర కలుసుకుంటే – అక్కడ జనం అనుకున్నకంటే ఎక్కువే కనిపించి కొంత నిరుత్సాహపడ్డాడు. కానీ లోపలికెడితే వచ్చిన జనమందరూ తమలాంటి జంటలే! ఎవరికెవరు జంటలుగా విడిపోయి కబుర్లలో బిజీ అయిపోయారు. తర్వాత వారికి సినిమా మొదలయిందో లేదో తెలియదు. హాల్లో సౌండ్ తక్కువైతే తెలియదు. అసలు స్క్రీన్ వైపు చూస్తున్నవారే అరుదు.

ప్రొడ్యూసర్లు చెత్త సినిమాలెందుకు తీస్తున్నారో, అవి ఎందుకాడుతున్నాయో రాహుల్‌కి అర్థమైనట్లే ఉంది. ఐతే అతడా విషయమై ఎక్కువ ఆలోచించలేదు. వచ్చిన అవకాశాన్నుపయోగించుకోవాలనుకున్నాడు.

సినిమా మొదలైంది.

"డైలాగ్స్ సరిగ్గా వినిపించడంలేదు........కంప్లైంట్ చేద్దామా?" అంది భవ్య.

"హాల్లో ఇంతమందున్నారు. ఒక్కరేనా ఫిర్యాదు చేసే మూడ్‌లో ఉన్నారా?" అన్నాడు రాహుల్.

భవ్య చుట్టూ చూసింది. హాలు నిండా జంటలు. ఎవరి ముచ్చట్లలో వాళ్ళున్నారు. సినిమా హాలు కాబట్టి సెన్సారింగ్ పాటించబడుతోంది. సెన్సార్ గైడెన్స్ తెర మీది తారలు నిర్ణయిస్తున్నారు.

"ఈ ఐడియా బాగుందే – పార్కుల కంటే కబుర్లకి సినిమా హాళ్లే నయం" అంది భవ్య.

"మనమూ అందుకే వచ్చాం" అన్నాడు రాహుల్.

"నిజంగా?" అంది భవ్య ఆశ్చర్యంగా.

అది నటనో, కాదో తెలిసేటంత వెలుగు లేదు హాల్లో.

"ఔను! నీతో కొన్ని విషయాలు మాట్లాడాలనే ఈ సినిమా ప్రోగ్రాం. మనం నెమ్మదిగా ఎవరికీ వినిపించకుండా మాట్లాడుకుందాం" అన్నాడు రాహుల్.

"చెప్పు" అంది భవ్య.

తెరమీద మనుషుల్లాంటి బొమ్మల ఆటలు, పాటలు, మాటలు. తెర ముందు మనుషులే బొమ్మలై – వాటిని మరిపించే కబుర్లు.

"మనమిక ఈ ప్రేమకి ఫుల్‌స్టాప్ పెడదాం" అన్నాడు రాహుల్.

భవ్య ఆశ్చర్యంగా, "ఏం – అప్పుడే నా కంపెనీ బోర్ కొట్టేసిందా?" అంది.

"బోర్ కొడితే – ఈ కంపెనీ శాశ్వతం కావాలనెందుకనుకుంటాను?" అన్నాడు రాహుల్.

"అంటే?"

"మనం పెళ్లి చేసుకుందాం" అన్నాడు రాహుల్.

భవ్య ఈ ప్రపోజల్ ఊహించినట్లే ఉంది – "ఎందుకంత తొందర?" అంది.

"రేపటి పని నేడు చేయాలనుకోవడం తొందర ఔతుందా?" అన్నాడు రాహుల్.

"ఇంకోలా ఆలోచించు" అంది భవ్య.

రోజంతా కష్టపడే శ్రామికుడు – కాసేపు తన జీవితాన్ని మర్చిపోవాలని థియేటరుకి వెడతాడు. అక్కడ వెండితెర


చందాదారులు కండి!

కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7**

**స్వదేశీ చందా వివరాలు :**

**24 సంచికలకు :: రు. 700 మాత్రమే!**
**(రు. 20 ఆదా!)**

**36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!**
**(రు. 30 ఆదా!)**

**48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!**
**(రు. 40 ఆదా!)**

**60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!**
**(రు. 50 ఆదా!)**

**100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!**
**(రు. 200 ఆదా!)**

**జీవిత చందా : రు. 7000 మాత్రమే!**

**విదేశీ చందా వివరాలు :**

**సర్‌ఫేస్ మెయిల్ ద్వారా**

**12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)**
**జీవిత చందా - US $ 400**

**ఎయిర్ మెయిల్ ద్వారా**

**12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)**
**జీవిత చందా - US $ 450**

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

మీద కనిపించే రంగుల కలలు తనవిగా చేసుకుని సంతోష పడతాడు. శ్రామికుల వినోదానికి ఉద్దేశ్యించబడ్డంవల్లనే మన సినిమాల నిడివి సుమారు మూడు గంటలుంటోంది.

"మనం శ్రామికులం. ఈ ప్రేమ మనకో సినిమా. దీని నిడివి తగ్గించొద్దు. మళ్ళీ మన ప్రపంచంలోకి వెళ్లి నీరస పడిపోతాం" అంది భవ్య.

"ఇప్పుడు పెళ్లినే ప్రేమ అంత గొప్ప సినిమా చేయగలం మనం. నాకా నమ్మకముంది"

"నాకింకా కలగలేదు" అంది భవ్య.

"ఒక్కసారి మనం గడిపిన కాసిని రోజులూ గుర్తుచేసుకో. నీకూ ఆ నమ్మకం కలుగుతుంది"

"ప్రయత్నిస్తున్నాను. నాకా రోజులతోపాటు మెగాస్టార్ చిరంజీవి గుర్తుకొస్తున్నాడు" అంది భవ్య.

ఆయన వెండితెర మీద సామాన్యుడిగా కనిపించాడు. సామాన్యుల కోసమే జీవించాడు. ప్రేక్షకులాయన్ని అభిమానించారు. ఆరాధించారు. ఆయన సినిమాల విజయం కోసం ఆయన కంటే ఎక్కువగా కృషి చేశారు. మనసులో గుడి కట్టి అందులో ఆయన్ని ప్రతిష్ఠించి దేవుడిలా పూజించారు. ఆయన కోసం ప్రాణాలర్పించ డానికి కూడా వెనుదీయని వారెందరో.

ప్రేక్షకుల అభిమానం చిరంజీవిని కదిలించింది. ఆయన సినీప్రపంచాన్ని వదిలి ప్రజాసేవ చేయాలనుకున్నాడు. అందుకు మంత్రి పదవి అవసరమని నమ్మి, 'ప్రజారాజ్యం' నెలకొల్పాడు. ప్రేక్షకులు వెండితెరనే వాస్తవం అనుకుంటారని నమ్మి ధైర్యంగా ముందుకు దూసుకెళ్ళాడు. చివరికేమయింది? తన స్వస్థలమైన పాలకొల్లులోనే పరాజయం పాలయ్యాడు.

"ప్రేమ తెర వెండి. పెళ్లి బ్రతుకు బండి" అంది భవ్య.

"ఆ వెండితెర మీదే ఒకప్పుడు ఎన్టీవోడుగా సినీ ప్రేక్షకుల్ని అలరించిన నందమూరి తారకరామారావు – 'తెలుగుదేశం' నెలకొల్పి – రికార్డు టైములో ముఖ్యమంత్రి అయ్యాడు. 1996లో మరణించినా – ఇప్పటికీ ప్రజల మనసుల్లో సుస్థిరుడై ఉన్నాడు. దానికేమంటావ్?" అన్నాడు రాహుల్.

"ఆ కుతూహలంతోనే ఆయన కథ చదివాను. నీ ప్రశ్నకి జవాబు ఆయన జీవితంలోనే ఉంది" అంది భవ్య – "ఎన్టీఆర్ 'వానొచ్చే వరదొచ్చే' అంటూ తెర మీద రొమాంటిక్ చిందులేసి ఉండొచ్చు. కానీ ఆయన వానొచ్చినా వరదొచ్చినా – సినీజనాన్ని కూడగట్టుకుని, ప్రజలమధ్యకు దూసుకెళ్ళి – వినోద ప్రదర్శనలతో నిధులు సమకూర్చి – వాటికి తన వంతు జత చేసి – ప్రజల్ని ఆదుకోవడానికి తన వంతు కృషి చేస్తూ – రాజకీయాల్లోకి రాకముందే – 'ప్రేక్షకుల మనిషే కాదు, ప్రజల మనిషి కూడా' అనిపించుకున్నాడు" ఆగింది భవ్య.

"ఐతే – అదే రాజకీయాల్లో ఆయన విజయానికి కారణమంటావా?" – అపనమ్మకంగా అడిగాడు రాహుల్.

"సంఘసేవ రాజకీయాల్లో గుర్తింపునివ్వచ్చు కానీ – విజయానికి దోహదం చెయ్యదని రాజకీయ పండితుల వ్యాఖ్యానం. ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశానికి కారణం – ప్రజాసేవ చేయాలన్న ఆకాంక్ష కాదు. తెలుగు జాతి ఆత్మ గౌరవం దెబ్బతింటోందన్న ఆవేదన! ఆ ఆవేదన ఆయనొక్కడిదే కాదు, జాతిది. ఆ సమయంలో ఆ నినాదంతో – జాతి ముందుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన. నటుడిగా,

(మిగతా భాగం పత్రికలో చదవండి)


## చందా కూపను
**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

**పేరు :** ..........................................................................

**పత్రిక పంపవలసిన పూర్తి చిరునామా :**

..........................................................................

..........................................................................

..........................................................................

..........................................................................

Sub. Code No.

Amount ` ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

261

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ – 500 044
ఫోన్ : 040 – 27071500

Your e-mail ID : ...............................................................




## మారిన బ్యాంకు చెక్కులు

**అ**న్ని బ్యాంకులవారూ **సి.టి.యస్.** చెక్కులను మాత్రమే అంగీకరిస్తున్నారు.

అయినా ఇంకా కొంతమంది రచనాభిమానులు చందాకాలపరిమితి పొడిగించే సందర్భంలోనూ, ఇతర సందర్భాలలోనూ మామూలు చెక్కులనే పంపిస్తున్నారు. వాటిని బ్యాంకువారు త్రిప్పి పంపడమే గాకుండా రు. 56/– అపరాధ రుసుము క్రింద వసూలు చేస్తున్నారు. దయచేసి రచనాభిమానులందరూ **సి.టి.యస్.** చెక్కులను మాత్రమే పంపుతూ సహకరించవలసిందిగా మనవి.

– సంపాదకుడు

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020